[redacted]

Mayuri
NANDASREE
Cauvery
HYDERABAD BIRYANI
ugadi
Andhra House
SHREEDEVI
nandhana
NAGARJUNA
Biriyani House

## ట్రాఫిక్ నియంత్రణకు ఎలివేటెడ్ కారిడార్లు పరిష్కారం కాదు

### - ప్రత్యేక చర్చాగోష్ఠిలో పలువురు నిపుణులు

**బెంగళూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి):** ట్రాఫిక్ నియంత్రణకు ఎలివేటెడ్ కారిడార్‌ను పరిష్కారం కానేకాదని నిపుణులు అభి ప్రాయ పడ్డారు. సేవ్ బెంగళూరు కమిటీ నగరంలో ఆదివారం ప్రజాభిప్రాయ సేకరణకై ప్రత్యేక చర్చాగోష్ఠి ఏర్పాటు చేశారు. ఎలివేటెడ్ కారి డార్‌లో స్టీల్ ఫ్లైఓవర్‌ల నిర్మాణాలు అవసరం లేదని పలువురు నిపుణులు అవసరం లేద న్నారు. 95 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌కు 25 వేల కోట్ల రూపాయలు అవసరమనా? అని ప్రశ్నించారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం పూర్తి అయ్యేందుకు 33 కోట్లు అవుతుందన్నారు. నిర్మా ణ వ్యయం పెరుగుతుంటుందన్నారు. నిర్మాణాలకు 10 వేల చెట్లు తొలగించాల్సి ఉంటుందన్నారు. లా భం కోసం వైజ్ఞానిక పద్దతులకు వ్యతిరేకంగా ప్రాజెక్టులు నిర్మాణం చేయరాదన్నారు. ఇటు వంటి ప్రాజెక్టులు అమలు చేస్తే ప ర్యావరణం పాడవుతుందన్నారు. ప్రస్తుతం నగరంలో 95.82 లక్షల మంది జనాభా ఉండగా 1.47 కోట్ల చెట్లు ఉన్నాయన్నారు. ఒక మనిషికి కనీసం 7 చెట్లు ఉండాలని ప్రస్తుతానికి 2 శా తం కూడా లేవని వేలాది చెట్లు ఒక్కసారిగా తొ లగిస్తే మరింత నష్టమన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సస్ డాక్టర్ అశీష్ వర్మ, డాక్టర్ టి.వి.రామచంద్ర, ప్రొఫెసర్ డాక్టర్ గోవిందరాజ్, నాగేష్ గౌడ తదితరులు పాల్గొన్నారు.



వె

[redacted]

తె

[redacted]